



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 30 అక్టోబర్ 2021




## దిగివచ్చిన ప్రభుత్వం... సభకు అనుమతిచ్చిన పోలీసులు





విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జనసేన అధినేత పవణ్ కళ్యాణ్ అక్టోబరు 31న విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి సభకు హాజరై ఉద్యమానికి మద్దతు పలకనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 9 నే విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలంటూ జనసేన అధినేత పవణ్ కళ్యాణ్ ,కేంద్ర హోం మంత్రి అమిత్ షాను స్వయంగా కలిసి విజ్ఞాపనపత్రం అందించారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు జనసేన పూర్తి మద్దతు ప్రకటించింది. ఆంధ్రుల ఆత్మగౌరవం నినాదంతో, 32 మంది బలిదానాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

విశాఖపట్నంలో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ బహిరంగ సభ ప్రాంగణ వద్ద గందరగోళం పరిస్థితి నెలకొంది. ఈ నెల 31న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్టీల్ ప్లాంట్ ఆర్చ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిచేందుకు జనసైనికులు సిద్ధమయ్యారు. సభా ప్రాంగాణాన్ని రెడీ చేస్తుండగా.. పోలీసులు అడ్డుకున్నారు. మరో చోటకు సభా వేదికను మార్చాలని ఆదేశించారు.

బీజేపీ చేసే ప్రతి దాన్నీ ఒప్పుకోవటానికి తాము డూడూ బసవన్నలం కాదని జనసేన పార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ శివశంకర్ వ్యాఖ్యానించారు. తమ సిద్ధాంతాలు తమకుంటాయి.. వాళ్ల సిద్ధాంతాలు వాళ్లకుంటాయని పేర్కొన్నారు. బీజేపీతో తాము పెట్టుకున్నది కేవలం ఎన్నికల పొత్తు మాత్రమేనని స్పష్టంచేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ విషయంలో బీజేపీ వైఖరిని జనసేన తీవ్రంగా వ్యతిరేకిస్తోందంటూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపు మేరకు ఈనెల 31న జనసేన అధినేత పవన్ కల్యాణ్ విశాఖ వస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు కూర్మన్నపాలెం జంక్షన్లోని దీక్షా శిబిరాన్ని సందర్శించి ఉద్యమానికి మద్దతు తెలియజేయస్తారని వెల్లడించారు. అనంతరం జరగనున్న బహిరంగ సభలో తన సందేశం ద్వారా ఉద్యమానికి దశ దిశా నిర్దేశం చేస్తారని చెప్పారు.


అయితే ఈ సభకు పోలీసువారు అనుమతి ఇవ్వకపోవడంతో శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు అధిక సంఖ్యలో కూర్మనపాలెం అర్చ్ వద్ద చేరగా జనసేన నాయకులు మాత్రం అక్కడే సభా నిర్వహించి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల ద్వారా ఎన్ని అడ్డంకులు సృష్టించినా సభ జరిపి తీరుతామని జనసేన పార్టీ ఉత్తరాంధ్రా ఇంచార్జ తమ్మరెడ్డి శివ శంకర్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉక్కు ప్రైవేటీకరణకు అనుకులమా..? ప్రతికూలమా..? అని ఆయన ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్‌కు ఒక రూల్.. ప్రభుత్వానికి ఒక రూల్ ఉంటుందా అని నిలదీశారు. తీవ్ర ఉద్రిక్త వాతావరణం తర్వాత రాత్రి చివరికి రాత్రి 7 గంటల సమయంలో ప్రభుత్వం దిగివచ్చి పోలీసు వారు జనసేనాని సభకు అనుమతి ఇచ్చారు.







## శ్రీ పునీత్ రాజ్ కుమార్ గారు మృతి దిగ్భ్రాంతి కరం




శతఘ్ని న్యూస్: ప్రముఖ కన్నడ కథానాయకుడు శ్రీ పునీత్ రాజ్ కుమార్ తుది శ్వాస విడిచారనే వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానని జనసేనపార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో తెలిపారు. నమ్మశక్యం కాలేదు. శ్రీ పునీత్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తున్నాను. ప్రముఖ నటులు, కన్నడ కంఠీరవ దివంగత శ్రీ రాజ్ కుమార్ కుమారుడిగా ఆయన అడుగుజాడల్లో నటప్రయాణం సాగిస్తున్న శ్రీ పునీత్ గుండెపోటుతో స్వర్గస్తులు కావడం చిత్రపరిశ్రమకు తీరని లోటు. బాలనటుడిగానే కన్నడ ప్రేక్షకులకు చేరువైన ఆయన ఆ దశలోనే ఎన్నో పురస్కారాలు అందుకొన్నారు. కథానాయకుడిగా ఎన్నో విజయాలు దక్కించుకొన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న శ్రీ పునీత్ అనూహ్యంగా మృతి చెందటం సినీ ప్రేక్షలకు బాధాకరం. శ్రీ పునీత్ రాజ్ కుమార్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని శ్రీ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.


జనసేన JANASENA

29-10-2021

**శ్రీ పునీత్ రాజ్ కుమార్ గారు మృతి దిగ్భ్రాంతికరం**

ప్రముఖ కన్నడ కథానాయకుడు శ్రీ పునీత్ రాజ్ కుమార్ గారు తుది శ్వాస విడిచారనే వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాను. నమ్మశక్యం కాలేదు. శ్రీ పునీత్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తున్నాను. ప్రముఖ నటులు, కన్నడ కంఠీరవ దివంగత శ్రీ రాజ్ కుమార్ గారి కుమారుడిగా.. ఆయన అడుగుజాడల్లో నట ప్రయాణం సాగిస్తున్న శ్రీ పునీత్ - గుండెపోటుతో స్వర్గస్తులు కావడం చిత్ర పరిశ్రమకు తీరని లోటు. బాల నటుడిగానే కన్నడ ప్రేక్షకులకు చేరువైన ఆయన ఆ దశలోనే ఎన్నో పురస్కారాలు అందుకొన్నారు. కథానాయకుడిగా ఎన్నో విజయాలు దక్కించుకొన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న శ్రీ పునీత్ అనూహ్యంగా మృతి చెందటం సినీ ప్రేక్షకులకు బాధాకరం. శ్రీ పునీత్ రాజ్ కుమార్ గారు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను.

ఇట్లు
పవన్ కళ్యాణ్
(అధ్యక్షులు-జనసేన పార్టీ)

ANDHRA PRADESH
D.NO. 11-1402, Sri Lakshmi Narasimha Colony, Mangalagiri, Andhra Pradesh - 522503, India

TELANGANA
Plot No. 72, Prashasan Nagar, Jubilee Hills, Hyderabad, Telangana - 500033, India, Contact : 91-40-23545990

www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 30 అక్టోబర్ 2021




## గల్లీ 'లీడర్' గా మారిన 'గల్లీ బాయ్'

శతఘ్ని న్యూస్: నెల్లూరు 30వ డివిజన్ చంద్రబాబు నగర్ లో కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా ప్రతి గడప గడపకు జనసేన పార్టీ విధి విధానాలను తీసుకువెళ్తూ, నిజాయితీని నమ్మండి ప్రజలారా అవినీతిని నమ్మకండి అంటూ షేక్ రియాజ్ దూసుకుపోతున్నారు.



## స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు జనసైనికుల పాదయాత్ర

శతఘ్ని న్యూస్: స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎస్.కోట నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సింహాచలం వరకు పాదయాత్ర నిర్వహించారు. కొత్తవలస జంక్షన్ లో పార్టీ నాయకులు వబ్బిన సత్తిబాబు, గొరపల్లి రవికుమార్, వబ్బిన సన్యాసి నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి యాత్ర ప్రారంభించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొత్తవలస, పెందుర్తి, వేపగుంట మీదుగా సింహాచలం తొలిపావంచా వరకు పాదయాత్ర సాగింది. మార్గ మధ్యలో ప్రజలను కలుస్తూ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రచారంచేశారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు జనసేనపార్టీ నిబద్ధతతో కృషి చేస్తోందన్నారు. 31 వ తేదీ ఆదివారం గాజువాకలో నిర్వహించనున్న పవన్ కల్యాణ్ సభకు భారీగా ప్రజలు హాజరై ఉక్కు ఉద్యోగులు, బాధితులకు బాసటగా నిలవాలని కోరారు. సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మల్లువలస శ్రీను, పార్టీ నాయకులు శ్రీనివాస రాజు, చిన్ని, చంటి, పవన్, రాజు మారె, ముచ్చకర్ల శ్రీను, నక్క శ్రీను, నక్క ప్రభాకర్ పాల్గొన్నారు.




## సభ పార్కింగ్ ఏర్పాట్లను జరుగకుండా అడ్డుకున్న పోలీసులు, వారితో మాట్లాడుతున్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: స్టీల్ ప్లాంట్ కోసం పవన్ కళ్యాణ్ మహాసభకు పార్కింగ్ కోసం స్థలం శుభ్రం చేయుటకు అనుమతి ఇవ్వకుండా అడ్డుకొని, శుభ్రం చేయడానికి వచ్చిన JCB వెనక్కి పంపించేయగా... పోలీస్ మరియు ప్లాంట్ యాజమాన్యం తో మాట్లాడుతున్న GMC మాజీ వైస్ చైర్మన్ కోన చిన అప్పారావు, 87వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కాద శ్రీను, విశాఖపట్నం జిల్లా మాజీ అధికార ప్రతినిధి ముసలయ్య, జనసేన వీరమహిళ జ్యోతిరెడ్డి, పత్తి రమాలక్ష్మి, లంకల మురళిదేవి, జనసైనికులు నామాల అర్జున్.



## నాయకర్ ఆధ్వర్యంలో మెగాబ్రదర్ బర్త్ డే వేడుకలు


శతఘ్ని న్యూస్: సినీనటుడు, జనసేన పార్టీ నాయకుడు కొణిదెల నాగేంద్రబాబు (నాగబాబు) జన్మదిన వేడుకలను నరసాపురం జనసేనపార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనసేన శ్రేణులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నర్సాపురం రాయపేట జనసేనపార్టీ కార్యాలయంలో నాగేంద్రబాబు బర్త్ డే కేకును బొమ్మిడి నాయకర్ కట్ చేసి నాగబాబుకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం స్థానిక చినకనకదుర్గమ్మ ఆలయం వద్ద అమ్మవారికి నాగేంద్రబాబు పేరుమీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ నాగేంద్రబాబు బాల్యం నుంచి సేవాభావాలు కలిగిన వ్యక్తని, మానవీయ కోణంలో ఆలోచిస్తూ అపన్నులను ఆదుకోవడంలో నాగబాబు ముందువరుసలో ఉంటారని, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్లాస్మాను దానం చేసి అందరికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమానుల రథసారథి, వారధి నాగేంద్రబాబు అని నాయకర్ అన్నారు. పురాతన చినకనకదుర్గమ్మ వారి ఆశీస్సులు నాగబాబుకి, ఆయన కుటుంబ సభ్యులకు ఉండాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు భారతి సురేష్, కొప్పాడ కృష్ణవేణి, బందెల రవీంద్ర, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మాదంశెట్టి కోటేశ్వరరావు, వాతాడి కనకరాజు, గంటా వెంకటకృష్ణ, దీవి సత్యన్, ఆకుల వెంకటస్వామి, తోట శ్రీధర్, కొపల్లి శ్రీనివాస్, జక్కం బాబ్జి, పొలిశెట్టి నళిని, అంబటి అరుణ, కొణిదెల శ్రీను, వడ్డీ అకేశ్, వట్టిప్రోలు సతీష్, పొలిశెట్టి సాంబ, యతాం మహేష్, శ్రీరామ్, పసుపులేటి అభి మరియు నరసాపురం నియోజకవర్గంలోని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు మరియు యువత పాల్గొన్నారు.




## మాట నిలబెట్టుకున్న బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం దండగర్ర పంచాయతీ లింగారాయుడుగూడెం గ్రామంలో గతంలో 5కుటుంబాల ఇల్లు కాలిపోయిన విషయం తెలిసిందే. అయితే అప్పుడు ఒక్కొక్క కుటుంబానికి 50,000/- అందజేస్తామని మాట ఇచారు. ఇచ్చిన మాట ప్రకారం ముందు రెండు కుటుంబాలకు 1,00,000/- అందజేయడం జరిగింది. శుక్రవారం బొలిశెట్టి శ్రీనివాస్ మిరియాల చంద్రయ్య కుటుంబానికి 50,000/- అందజేసారు.





# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం






శనివారం, 30 అక్టోబర్ 2021


## 31న ఛలో స్టీల్ ప్లాంట్ ని జయప్రదం చేయండి – జనసేన శ్రేణుల పిలుపు

శతఘ్ని న్యూస్: ఈ నెల 31న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖలో జరిగే శ్రీ పవన్ కళ్యాణ్ సంఘీభావ సభని జయప్రదం చేయాలని నూజివీడు నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు మరీదు, శివ రామకృష్ణ పులుపు నిచ్చారు. శుక్రవారం నూజివీడులో జరిగిన పత్రికా విలేకర్ల సమావేశంలో వీరు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పోరాటానికి అండగా ఉండాలని ఉక్కు సమితి విజ్ఞప్తి చేయగా విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి ఆహ్వానం మేరకు జనసేనపార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఈ నెల 31వ తారీఖున మధ్యాహ్నం 2 గంటలకు విశాఖపట్నం గాజువాక స్టీల్ ప్లాంట్ ప్రాంగణానికి వెళ్లి పరిరక్షణ సమితి ప్రతినిధులను కలిసి వారు నిర్వహించబోయే కార్యక్రమంలో పాల్గొంటారని తెలియచేసారు. 32 మంది ప్రాణ త్యాగాలతో వచ్చినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తాం అంటే మొట్టమొదటిసారిగా ఢిల్లీలో కేంద్రంతో మాట్లాడిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఆయన తెలిపారు. 151 మంది ఎమ్మెల్యేలు, 22 మంది వైసీపీ ఎంపీలు, 3 మంది టీడీపీ ఎంపీలు, 23 ఎమ్మెల్యేలు ఉండగా వారి వలన ఉపయోగంలేదని తెలిసి కేవలం పవన్ కళ్యాణ్ వలనే ఈ స్టీల్ ప్లాంట్ ని కాపుడుకోగలం అని జనసేనపార్టీ తరపున గళం వినిపించాలని స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి వారి కోరిక మేరకు స్టీల్ ప్లాంట్ ఆవరణలో జరుగుతున్నటువంటి బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి మరియు నూజివీడు నియోజకవర్గం నుంచి వీరమహిళలు, జనసైనికులు, తరలిరావాలని ఉక్కు భాదితులకు జనసేనపార్టీ తరుపున అండగా ఉండాలని ఆయన తెలియచేసారు. ఈ సమావేశంలో నూజివీడు జనసేన నాయకులు ఏనుగుల చక్రి, ఎం సునీల్ కుమార్, ఇంటూరి చంటి, యాదాల వెంకట్, శివకృష్ణ, చాట్రాయి మండలం నాయకులు తుమ్మల జగన్, ఆరెల్లి కృష్ణ, వలసపల్లి రామకృష్ణ, గొడవర్తి రాంబాబు, అడిమిల్లి వాసు, వంశీ తదితరులు పాల్గొన్నారు.




## స్టీల్ ప్లాంట్ సభను జయప్రదం చేయాలని బిసి రోడ్డు గేట్ వద్ద కరపత్రాల వితరణ మరియు మైకులో ప్రచారం

శతఘ్ని న్యూస్: ఆర్మీ గోవింద్ ఆధ్వర్యంలో ఉక్కు పరిరక్షణ సమితి సభకు మద్దతుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విచ్చేస్తున్న సందర్భంగా స్టీల్ ప్లాంట్ బిసి రోడ్డు గేట్ వద్ద ఈరోజు ఉదయం జనరల్ డ్యూటీ కార్మికులకు పాంప్లెట్ పంచి, మైక్ ద్వారా ప్రచారం చేయడం జరిగింది. ఈ సభకు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉక్కు నాయకులు సోమన్న, పితన భాస్కర్, జగన్నాథ్ రమణగారు, గొంత్తిన జగదీష్, సాడే రామారావు, బోండా చిన్న అప్పరావు, సీతిని శ్రీనివాస్, వీసం శివప్రసాద్, జనసైనికులు జగన్నాథ్, శ్రీను, యోగి, ములంపక కృష్ణ, కోన సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఛలో విశాఖ అంటూ పోస్టర్ విడుదల చేసిన ఎచ్చెర్ల జనసేన నేతలు



శతఘ్ని న్యూస్: విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఈ నెల 31న నిర్వహించనున్న సంఘీభావ సభకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ఉత్తరాంధ్రను మరింత వెనుకబాటుకు నెట్టే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందంటూ జనసేన శ్రేణులు ప్రజలను సమాయత్తం చేస్తున్నాయి. ఛలో విశాఖపట్నం అంటూ గోడ పత్రికలతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గ కేంద్రంలో జనసేన నాయకులరాలు శ్రీమతి కాంతి శ్రీ అందుకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు. జిల్లా, ముమ్మడివరంలో జనసేనపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ తాళ్లూని ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ బి.ఆర్. అంబేద్కర్, శ్రీ దామోదరం సంజీవయ్యలతో పాటు శ్రీ పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ పితాని బాలకృష్ణ పాల్గొన్నారు.

## విశాఖ పవన్ కళ్యాణ్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పిలుపు

శతఘ్ని న్యూస్: ఈ నెల 31 తారీఖున జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి సభకు ఛలో వైజాగ్ కు పిలుపునివ్వడం జరిగింది ఈ విషయము తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశమునకు జనసేనపార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. విశాఖ సభను విజయవంతం చేయాలని, జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## "ఛలో గాజువాక" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

శతఘ్ని న్యూస్: ఈనెల 31వ తేదీన గాజువాకలో జరిగే భారీ బహిరంగ సభలో శ్రీ పవన్ కళ్యాణ్ పాల్గొని విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి ఉద్యమానికి మద్దతుగా నిలువనున్నారు. కావున ఈ కార్యక్రమంలో పర్చూరు నియోజకవర్గ నాయకులు, ప్రజలు వేలాదిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాను. శుక్రవారం ఇంకొల్లు సినిమాహాల్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ ఇంతియాజ్, మరియు కార్యకర్తలు నారిశెట్టి ప్రవీణ్ కుమార్, బాలినేడి హరిబాబు, పులికం రామకృష్ణారెడ్డి, ముత్యాల గోపి, బొప్పన సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.




మారుమూల గ్రామాల్లో ఉండే సామాన్య జనసైనుకుడు చేసే కార్యక్రమాలను సైతం బాహ్యాప్రపంచానికి తెలియజేయడానికి మరియు వారి గళాన్ని వినిపించడానికి మీ ముందుకు వచ్చింది శతఘ్ని న్యూస్. కావున మీ అందరూ జనసైనికులు చేసే కార్యక్రమాలను మా వాట్సప్ నంబర్ కు పంపించండి. మీరు పంపించే కార్యక్రమాలను మా వెబ్ సైట్ మరియు ఈ-పేపర్ లో ప్రచురించడం జరుగుతుంది.

**మా వాట్సప్ నంబర్: 9391115789**


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 30 అక్టోబర్ 2021


## ఛలో విశాఖపట్నం పవన్ కళ్యాణ్ సభ విజయవంతం కోసం మామిడికుదురు మండల జనసేన



శతఘ్ని న్యూస్: ఛలో విశాఖపట్నం శ్రీ పవన్ కళ్యాణ్ సభ విజయవంతం కోసం మామిడికుదురు మండలం జనసేనపార్టీ తరపున విశాఖపట్నం వెళ్ళుటకు మామిడికుదురు అంబేద్కర్ సామాజిక భవనంలో మండల మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జనసేనపార్టీ మండల అధ్యక్షులు అడబాల తాత కాపు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జాలం శ్రీనివాస రాజు, కంకిపాటి నరసింహారావు, పాసర్లపూడి ఉపసర్పంచ్ తొందర బుజ్జి, మట్ట సత్తిబాబు, పినిశెట్టి శేఖర్, చెరుకూరి సత్తిబాబు, చిట్యాల రాంబాబు, కొమ్ముల భద్రం మరియు జనసేన సైనికులు పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న బొలిశెట్టి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం దండగ్ర పంచాయతీ లింగారాయుడుగూడెం గ్రామంలో గతంలో 5కుటుంబాల ఇల్లు కాలిపోయిన విషయం తెలిసిందే. అయితే అప్పుడు ఒక్కొక్క కుటుంబానికి 50,000/- అందజేస్తామని మాట ఇచారు. ఇచ్చిన మాట ప్రకారం ముందు రెండు కుటుంబాలకు 1,00,000/- అందజేయడం జరిగింది. శుక్రవారం బొలిశెట్టి శ్రీనివాస్ మిరియాల చంద్రయ్య కుటుంబానికి 50,000/- అందజేసారు..



## లక్ష మొక్కల అభినందన సభలో జనసేన పార్టీ తూర్పుగోదావరిజిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ సిద్ధాంతం పర్యావరణ పరిరక్షణలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన వన రక్షణ ద్వారా వంద రోజుల్లో లక్షణ నిమ్మ మొక్కలు పంపిణీ పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో పాల్గొన్న జనసేన పార్టీ తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి.



## విశాఖ ఉక్కు సభను విజయవంత చేయాలి మైలవరం జనసేన

శతఘ్ని న్యూస్: విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఈ నెల 31న నిర్వహించనున్న సంఘీభావ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ జనసేనపార్టీ కృష్ణా డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరి చింతల లక్ష్మికుమారి విశాఖ సభను విజయవంతం చేయాలని, జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## విజయవంతంగా శ్రమదానం చేసిన మేడిచర్లపాలెం జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: జనసేనపార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రోడ్ల సమస్య మీద పోరాటంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంలో మేడిచర్లపాలెం గ్రామంలో రోడ్లు చాలా అధ్వానంగా ఉండడంతో శ్రమదాన కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ మేదిచర్ల వల్లీశ్వరి మరియు మేడిచర్లపాలెం జనసేన ఎంపిటిసి ఆధ్వర్యంలో రోడ్లకు మరమ్మత్తులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



## పంచకర్ల సందీప్ అధ్యక్షతన వాలంటీర్స్ మరియు భద్రతా కమిటీ

శతఘ్ని న్యూస్: అక్టోబర్ 31న విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి వారి ఆహ్వానం మేరకు శ్రీ పవన్ కళ్యాణ్ పాల్గొనే విశాఖ ఉక్కు పరిరక్షణ సభలో భాగంగా వాలంటీర్స్ మరియు భద్రతా కమిటీ శ్రీ పంచకర్ల సందీప్ అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సమావేశంలో 64వ వార్డు కార్పొరేటర్ శ్రీ దల్లి గోవింద్ రెడ్డి, శ్రీ దాసరి త్రినాథరావు, గుంటూరు మూర్తి, మజ్జి సత్యారావు, అట్టా అప్పారావు, ఆర్మీ గోవింద్, పవన్ పాల్గొన్నారు. అదేవిధంగా నామినేట్ చేసిన 500 మంది వాలంటీర్లు 30.10.21 శనివారం ఉదయం 08.30 గంటలకు సభా వేదిక దగ్గర జరిగే ట్రైనింగ్ ప్రోగ్రాంకు ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో రావలసిందిగా మనవి చేసారు.




**మారుమూల గ్రామాల్లో ఉండే సామాన్య జనసైనుకుడు చేసే కార్యక్రమాలను సైతం బాహ్యప్రపంచానికి తెలియజేయడానికి మరియు వారి గళాన్ని వినిపించడానికి మీ ముందుకు వచ్చింది శతఘ్ని న్యూస్. కావున మీ అందరూ జనసైనికులు చేసే కార్యక్రమాలను మా వాట్సప్ నంబర్ కు పంపించండి. మీరు పంపించే కార్యక్రమాలను మా వెబ్ సైట్ మరియు ఈ-పేపర్ లో ప్రచురించడం జరుగుతుంది.**

**మా వాట్సప్ నంబర్: 9391115789**

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 30 అక్టోబర్ 2021




# 5 లక్షల భీమాతో కార్యకర్తలకు భరోసా

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తమ పార్టీలో క్రియాశీల సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు సభ్యత్వంతో పాటు ఆపద సమయంలో అండగా ఉండాలనే సంకల్పంతో 5 లక్షలతో భీమా సదుపాయాన్ని కల్పించారు. జనసేనాని ప్రవేశపెట్టిన ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని సభ్యత్వ నమోదు చెసుకున్న ప్రతీ కార్యకర్తకు రాజోలు వైస్ ఎంపిపి ఇంటిపల్లి ఆనందరాజు 9 రోజులపాటు రాజోలు నియోజకవర్గ క్రియాశీల కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కిట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం రాజోలు నియోజకవర్గం కాట్రేనిపాడు గ్రామములో రాజోలు మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా(వైస్ ఎంపీపీ) ఇంటిపల్లి ఆనందరాజు నుండి జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యులుగా చేరిన కార్యకర్తలకు మొదటిరోజు సభ్యత్వ నమోదు కిట్లను పంపిణి చేశారు. ఈ యొక్క కిట్ లో సభ్యత్వ నమోదు కార్డుతో పాటు, 5 లక్షల ప్రమాద భీమా పత్రం, పార్టీ యొక్క 7 సిద్ధాంతాలతో కూడిన పవన్ కళ్యాణ్ ఫోటో, అధ్యక్షుల వారి మనోగతం యొక్క వివరాలు, ఒక నోట్ బుక్ అందించారు.



మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా సభ్యత్వం తీసుకున్నవారి ఇంటింటికి వెళ్లి జనసేన ఎంపిటిసి అడబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా గూడపల్లి, గుబ్బలపాలెం గ్రామంలో జనసేన ఎంపిటిసి సుందర శ్రీనుబాబు చేతుల మీదుగా సభ్యత్వ నమోదు కిట్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది.

మూడవరోజు కార్యక్రమంలో భాగంగా కూనవరం గ్రామంలో సభ్యత్వం తీసుకున్నవారి ఇంటింటికి వెళ్లి జనసేన ఎంపిటిసి కుడుపూడి మల్లేశ్వరి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా రాజోలు నియోజకవర్గం ములికిపల్లి గ్రామంలో జనసేన ఎంపిటిసి శ్రీమతి పున్నం నాగదుర్గ చేతులమీదుగా సభ్యత్వం కిట్లు, ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది.



ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా రాజోలు నియోజకవర్గం చింతలపల్లి గ్రామంలో జనసేనపార్టీ తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి గుబ్బల రవికిరణ్ చేతుల మీదుగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారికి ఇంటికెళ్లి ఇవ్వడం జరిగింది.

ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా రాజోలు నియోజకవర్గం చింతలపల్లి గ్రామంలో పిప్పళ్ళ వారి మెరక ఏరియాలో జనసేనపార్టీ ఎంపిటిసి భైర నాగరాజు మరియు గెడ్డం మహాలక్ష్మిప్రసాద్ చేతుల మీదుగా క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారికి ఇంటికెళ్లి ఇవ్వడం జరిగింది.

ఏడవ రోజు కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం చింతలపల్లి మెయిన్ లో  జనసేనపార్టీ నాయకులు బోనంసాయి చేతుల మీదుగా క్రియాశీలక సభ్యులుగా చేరిన కార్యకర్తలకు ఏడవరోజు సభ్యత్వ నమోదు కిట్లను క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారి ఇంటికెళ్లి ఇవ్వడం జరిగింది.

ఎనిమిదవ రోజు కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం పొన్నమండ గ్రామంలో జనసేనపార్టీ ఎంపిటిసి దార్ల కుమారిలక్ష్మి చేతుల మీదుగా క్రియాశీలక సభ్యులుగా చేరిన కార్యకర్తలకు ఎనిమిదవరోజు సభ్యత్వ నమోదు కిట్లను క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారి ఇంటికెళ్లి ఇవ్వడం జరిగింది.

తొమ్మిదవ రోజు మరియు ఆఖరి రోజు చింతలపల్లి భాగంగా రుద్రా వారి మెరక జనసేన క్రియాశీలక సభ్యులుగా చేరిన జనసేన కార్యకర్తలకు తొమ్మిదవరోజు సభ్యత్వ నమోదు కిట్లను క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారి ఇంటికెళ్లి ఇవ్వడం జరిగింది.

తొమ్మిదవరోజు మరియు ఆఖరిరోజు చింతలపల్లి భాగంగా రుద్రా వారి మెరక జనసేన కార్యకర్తలకు భరోసాగా ఐదు లక్షల రూపాయల ప్రమాదభీమా రాజోలు నియోజకవర్గంలో పలు గ్రామాలలో గత తొమ్మిది రోజులుగా రాజోలు మండలం పరిషత్ ఉపాధ్యక్షులు ఇంటిపల్లి ఆనందరాజు(వైస్ ఎంపిపి) ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యులుగా చేరిన జనసేన కార్యకర్తలకు రోజుకు ఒక గ్రామం చొప్పున ఇంటింటికి వెళ్లి కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇప్పటివరకు జనసేన పార్టీలో గెలిచిన ఎంపిటిసిలు, వార్డ్ నెంబర్లు, సర్పంచులు, జనసేనపార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శిలు, వాళ్ళ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్డుతో పాటు, ఐదు లక్షల ప్రమాద భీమా పత్రం, పార్టీ యొక్క ఏడు సిద్ధాంతంతో కూడిన వివరాలు, పవన్ కళ్యాణ్ ఫోటో, అధ్యక్షుల వారి మనోగతం పేపర్, కిట్లు తో జతపరిచి ఇవ్వటం జరిగింది. ఇప్పటివరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మలికిపురం మండల పరిషత్ ఉపాధ్యక్షులు జనసేన పార్టీ శ్రీమతి మేడిచర్ల శ్రీవాణి(ఎంపిటిసి), అడబాల శ్రీనివాసరావు(కాట్రేనిపాడు ఎంపిటిసి), సుందర శ్రీను(గూడపల్లి ఎంపిటిసి), శ్రీమతి కుడుపూడి మల్లేశ్వరి(కూనవరం ఎంపిటిసి), శ్రీమతి పున్నం నాగదుర్గ(మెరకపాలెం ఎంపిటిసి), భైరా నాగరాజు(అంతర్వేది దేవస్థానం ఎంపిటిసి), శ్రీమతి దార్ల కుమారిలక్ష్మి(రాజోలు ఎంపిటిసి) మరియు జిల్లా సంయుక్త కార్యదర్శులు గుబ్బల రవికిరణ్, జనసేన నాయకులు బోనం సాయి, గడ్డం మహాలక్ష్మిప్రసాద్, అడ్డగళ్ళ బంగార్రాజు, సూదా మోహనరంగా, రుద్ర సూర్యనారాయణ, పిప్పళ శ్రీను, మార్లపూడి మధు, పిప్పళ లక్ష్మణరావు, కోళ్ల సత్తిబాబు, ఘనసాల బాలాజీ, ఘనసాల రామరాజు, పలివెల రమేష్, అద్దేపల్లి గోపి, లంకపల్లి రమేష్, కోళ్ళ వేణు, కోళ్ళ మల్లి, అల్లు బాలాజీ, కర్నీడీ సతీష్బాబు, జవ్వాది రామ సాగర్, కొడవటి కనకారావు, కోర్లపాటి శ్రీనివాసరావు, యర్రం శెట్టి శ్రీనివాస రావు, అల్లు శివకృష్ణ మూర్తి, అల్లు దుర్గాంజనేయులు, అల్లు మహేంద్ర,లీల మానస మురళి కృష్ణ, కిరణ్ సాయి, నాగ వెంకట రామ, హరిదాస్ నరసింహారావు, ఆంజనేయ కుమార్, వెంకట సూర్య నవీన్, బాల హనుమాన్, నాగ ప్రసాద్, సత్యనారాయణ మూర్తి, ప్రసాద్, దుర్గారావు, రాంబాబు, శ్రీనివాస్, దుర్గాప్రసాద్ అలాగే ప్రతి గ్రామంలో గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు. ఆఖరి రోజు కార్యక్రమ అనంతరం రాజోలు మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా(వైస్ ఎంపీపీ) ఇంటిపల్లి ఆనందరాజు మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.



**మారుమూల గ్రామాల్లో ఉండే సామాన్య జనసైనుకుడు చేసే కార్యక్రమాలను సైతం బాహ్యప్రపంచానికి తెలియజేయడానికి మరియు వారి గళాన్ని వినిపించడానికి మీ ముందుకు వచ్చింది శతఘ్ని న్యూస్. కావున మీ అందరూ జనసైనికులు చేసే కార్యక్రమాలను మా వాట్సప్ నంబర్ కు పంపించండి. మీరు పంపించే కార్యక్రమాలను మా వెబ్ సైట్ మరియు ఈ-పేపర్ లో ప్రచురించడం జరుగుతుంది. మా వాట్సప్ నంబర్: 9391115789**